క్లుప్తంగా

మంత్రి కోమటిరెడ్డికి సన్మానం


మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ సమీర్, నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, తండ సత్తయ్య, తీగల నర్సింహారెడ్డి, బీసు శ్రీకాంత్, కారుపోతుల వెంకన్న, పల్రెపాటి యుగేంధర్, బుషిపాక రమేష్, గుండు రమేష్, ముద్దం జయశ్రీ, పద్మ, ప్రమీల తదితరులున్నారు.

మత రాజకీయాలకు వ్యతిరేకం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు

చౌటుప్పల్ రూరల్: మత రాజకీయాలకు సీపీఎం వ్యతిరేకమని ఆ పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో నిర్వహించిన సీపీఎం సీనియర్ నాయకుడు చిట్యాల బుచ్చిరెడ్డి సంతాప సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను వీడదీసే కుట్ర చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రైతు సంఘం జాతీయ నాయకుడు బొంతల చంద్రారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, కీసరి నర్సిరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి


మాట్లాడుతున్న జడ్జీలు సబిత, శిరీష

రామన్నపేట : రాజీపడదగిన కేసులను గుర్తించి వచ్చేనెల 14న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకునేలా పోలీసు అధికారులు చొరవ తీసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సీనియర్ సివిల్‌జడ్జి సబిత, పిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి శిరీష అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన క్రైం మీటింగ్‌లో వారు మాట్లాడారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు యుగంధర్, మల్లయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

చౌటుప్పల్ : పాలకులు అనుసరిస్తున్న తీరుతో పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం కొనసాగిన ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. పాలకులే విద్యాసంస్థలను నడుపుతూ విద్యను వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో చింతల శివ, లావుడియా రాజు, తీగుళ్ల శ్రీనివాస్, వేముల నాగరాజు, రాహుల్, ఉదయ్, గాయత్రి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మహేందర్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండల సీపీఐ కార్యదర్శిగా చిన్నకందుకూర్ గ్రామానికి చెందిన కల్లెపల్లి మహేందర్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ శనివారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సహాయ కార్యదర్శిగా పేరబోయిన మహేందర్, కార్యవర్గ సభ్యులుగా బబ్బూరి శ్రీధర్, పేరబోయిన బంగారు, పేరబోయిన పెంటయ్య, మూసుకుంట్ల నర్సమ్మ, ఆరె పుష్ప, నమిలే సంజీవ, రాయగిరి బాలకిషన్, బోదాసు స్వామి, రాములు, కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

తిరంగా యాత్రలో పాల్గొనాలి

ఆలేరు: పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న తిరంగా యాత్రలో ఉద్యోగ, స్వచ్ఛంద సంఘాలతోపాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలేరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్ కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు.

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

చౌటుప్పల్ : చౌటుప్పల్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో శనివారం ప్రయాణికుల రద్దీ నెలకొంది. వివాహాలు, గ్రామ దేవతల పండుగలు, ఇతర శుభకార్యాలు పెద్దఎత్తున ఉండడంతో రద్దీ ఏర్పడింది. వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఉండగా బస్సు సర్వీసులు మాత్రం అంతంతగానే ఉండడంతో బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది.


బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

ఆలయ ఉత్సవాలు ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని కొండపూర్ గ్రామంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ వార్షికోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం మేలు కొలుపు, సుప్రభాతసేవ, గ్రామ దేవతలకు పూజలు, శ్రీసత్యనారాయణ వ్రతం, హారతులు, కలశ స్థాపన, మంటపారాధన, భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఆదివారం చండీ హోమం, మాత కల్యాణోత్సవం, ఒడిబియ్యం సమర్పణ ఉంటుందని శ్రీమాత ధార్మిక సేవా సమితి ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నియామకం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) పంచాయతీ కార్యదర్శిగా అంబోజు శేఖర్, సింగారం పంచాయతీ కార్యదర్శిగా ఆనంద్‌కుమార్‌ను నియమించినట్లు ఎంపీడీఓ రాములు నాయక్ శనివారం తెలిపారు. కొరటికల్‌కు ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శిగా హరీష్‌ను, మొదుబావిగూడేనికి ఇన్‌చార్జ్‌గా మహేష్‌ను, సర్వేపల్లికి ఇన్‌చార్జ్‌గా బాలరాజును నియమించినట్లు పేర్కొన్నారు.

బ్యాంకుల్లో నగదు కొరత!

- డిపాజిట్లు జరిగితేనే నగదు ఇస్తున్న బ్యాంకులు
- నగదు కోసం పడిగాపులు కాస్తున్న ఖాతాదారులు
- రూ.లక్ష అడిగితే రూ.30వేలు ఇస్తున్న క్యాషియర్లు



వివిధ అవసరాల నగదు చెల్లింపుల నిమిత్తం డబ్బులు డ్రా చేయడానికి ఓ వ్యక్తి సంస్థాన్ నారాయణపురంలోని ఎస్‌బీఐ బ్రాంచ్‌కు వెళ్లాడు. అతడి ఖాతాలో సుమారు రు.2.50 లక్షలు ఉండగా, రూ.2లక్షలు డ్రా చేయాలని చూడగా.. బ్యాంకులో నగదు అందుబాటులో లేదని క్యాషియర్ తెలిపారు. క్యాషియర్ రూ.50 వేలు ఇస్తానని చెప్పడంతో చివరికి మరో చెక్కు రాసుకొని రూ.50వేలు డ్రా చేసుకున్నాడు. ఇలా ప్రతి కస్టమర్‌కు నగదు ఇబ్బందులు తప్పడం లేదు.

సాయంత్రం వరకు ఎదురుచూశా



డబ్బులు డ్రా చేసేందుకు ఉదయం బ్యాంకు దగ్గరికి వెళ్లా. నగదు లేకపోవడంతో సాయంత్రం రమ్మన్నారు. సాయంత్రం వెళ్లి బ్యాంకులో రూ. 3లక్షలు డ్రా చేద్దామనుకుంటే రూ.2లక్షలు ఇచ్చారు. మరో రూ.లక్ష కోసం మళ్లీ రమ్మన్నారు. దీంతో బ్యాంకుకు వెళ్లకుండానే ఆన్‌లైన్ చెల్లింపుదారుడిని ఆశ్రయించా.

– అంజయ్య, రైతు, సంస్థాన్‌నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం : బ్యాంకులో నగదు కొరతతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ బ్రాంచ్ నుంచి అవసరమైన నగదు రావడం లేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఏటీఎం ఉన్న బ్రాంచ్‌లకు కొంత వస్తున్నప్పటికీ అది ఏ మాత్రం సరిపోవడం లేదు. రైతులు ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. అదేవిధంగా శుభకార్యాలు అధికంగా ఉండడంతో నగదు అవసరాలు పెరిగాయి. దీంతో బ్యాంకులకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. వైన్స్ షాపులు, ఫర్టిలైజర్స్ షాపులు, ఆయిల్ బంక్‌ల వారు డబ్బులు జమ చేస్తేనే ఖాతాదారులకు ఇస్తున్నారు. లేదంటే నగదు కోసం వేచిచూడక తప్పడం లేదు. జిల్లాలోని పలు బ్యాంకుల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

కమీషన్ ఇచ్చి నగదు తీసుకుంటున్నారు

బ్యాంకుల్లో నగదు దొరకకపోవడంతో రూ.వెయ్యికి కొంత కమీషన్ ఇచ్చి నగదు తీసుకొనే పరిస్థితులు ఏర్పడ్డాయి. బ్యాంకులో నగదు లేకపోవడంతో వ్యాపారులు, చిట్టీలు వేసే వారి దగ్గర, ఆన్‌లైన్ పేమెంట్ చేసే వారి దగ్గర రూ.వెయ్యికి రూ.20 కమీషన్ ఇచ్చి నగదు తీసుకుంటున్నారు.

డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో శనివారం డాగ్, బాంబ్ స్క్వాడ్ టీంలు తనిఖీలు నిర్వహించాయి. సినిమాహాల్ సెంటర్, రైల్వేస్టేషన్, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ ఆస్పత్రి, ముఖ్య కూడళ్లు, ఆర్టీసీ కాంప్లెక్స్, పాత బస్టాండ్‌తో పాటు ప్రయాణికుల బ్యాగులను తనిఖీలు చేశాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.


తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్

పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో ఆగిపోయిన పనులు వెంటనే పూర్తి చేయిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి అర్బన్ కాలనీలోని రైల్వే అండర్ పాస్ రోడ్డును ఆయన పరిశీలించారు. అండర్ పాస్ వద్ద రాత్రి వేళలో ఇబ్బందులు లేకుండా ఉండడానికి లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేశం, గుర్రాల శ్రీనివాస్, దేవరకొండ నర్సింహాచారి, ఏజాజ్, మజహార్ ఉన్నారు.

పనులు పూర్తిచేయాలి

భువనగిరిటౌన్ : నియోజకవర్గంలో వేస్తున్న రోడ్డు పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రోడ్డు పనుల పురోగతిపై శనివారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం భువనగిరి పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.13,50,000 విలువ చేసే 34 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.


డ్రైయినేజీ కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రతీ గ్రామ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంతోపాటు నీర్నెముల, కొత్తగూడెం, నిధానపల్లి ఇంద్రపాలనగరం, బోగారం, సిరిపురం గ్రామాల్లో సుమారు 1.70కోట్ల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నిర్ణీత సమయంలోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకరణ పనులు ప్రారంభించడంతో పాటు, రైతులకు పరిహారం చెల్లించే ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు.


రామన్నపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ఆయన వెంట మార్కెట్ నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, పీఆర్ ఏఈ గాలయ్య, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, బత్తుల కృష్ణగౌడ్, శంభాల వెంకటేశం, గంపల రామచంద్రారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

రామన్నపేట: భక్తిభావంతో మానసిక ప్రశాంతత పొందవచ్చని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రామన్నపేట మండలంలోని కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామాల్లో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శోభనాద్రిపురం శ్రీ సీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు బత్తుల కృష్ణగౌడ్, ఉప్పు ప్రకాష్, చిల్లర కైలాసం, బొడిగె చంద్రకళ శ్రీనివాస్, నాయకులు శంబాల వెంకటేశం, ఐలయ్య, నవీన్ కుమార్, పరమేష్, కలిమెర వెంకన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

భూదాన్‌పోచంపల్లి: ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని పెద్దరావులపల్లి, గౌస్‌కొండ, శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున కాంటాలు, హమాలీల సంఖ్యను పెంచుకొని త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కన్యకాపరమేశ్వరీ, నాగార్జున రైస్‌మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడ్‌ను పరిశీలించారు. మిల్లుల్లో స్థలం లేకపోతే మెహర్‌నగర్ గోదాంలో ధాన్యం నిల్వ చేసుకోవడానికి అలాట్ చేశామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.


శివారెడ్డిగూడెంలో నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

అభివృద్ధి చేయలేక ప్రతిపక్షాలపై విమర్శలు


యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, అభివృద్ధి చేయాలని బీఆర్ఎస్ నాయకులు నిలదీస్తే కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సరైంది కాదని పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. అభివృద్ధి చేయకుండా ప్రతిపక్షాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, యూత్ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, నాయకులు ఆవుల సాయి యాదవ్, గునగంటి బాబురావుగౌడ్, శిఖ శ్రీనివాస్, కవిడే మహేందర్, మాటూరి బాలయ్య గౌడ్, లింగం యాదవ్, నర్సింగం పురుషోత్తం, మిట్ట అనిల్, తుమ్మల సుధాకర్, యాకూబ్, శారాజీ రాజేష్ యాదవ్, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఇంకుడుగుంతల ఏర్పాటుకు కృషిచేయాలి

రాజాపేట: ప్రతి ఇంటికి ఇంకుడుగుంతల ఏర్పాటుకు కృషిచేయాలని జెడ్పీసీఈఓ శోభారాణి అన్నారు. శనివారం రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం నెమిల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. పైలట్ గ్రామంగా ఎంపికైన బూర్గుపల్లిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్, కార్యదర్శులు, పర్యవేక్షకులు తదితరులున్నారు.


మాట్లాడుతున్న జెడ్పీసీఈఓ శోభారాణి

పాలిసెట్ ఫలితాల్లో 471 ర్యాంకు


జూలూరు గీతిక


భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన జూలూరు గీతిక శనివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 471 ర్యాంకు, ఎంబైపీసీ విభాగంలో 505 ఉత్తమ ర్యాంకు సాధించింది. ఈమేరకు గీతికను పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నామని భాస్కర్, తల్లిదండ్రులు జూలూరు రామచంద్రం అభినందించారు.

విద్యార్థినికి అభినందన


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ యాదయ్య

భువనగిరి: పట్టణంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన తోటకూరి వైష్ణవి పాలిసెట్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 75, ఎంబైపీసీ విభాగంలో 29వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ యాదయ్య విద్యార్థిని అభినందించారు.

ఎంపీసీ విభాగంలో 222, ఎంబైపీసీ విభాగంలో 189వ ర్యాంకు


సాయినీరజ్

భువనగిరి : పట్టణంలోని ప్రెసిడెన్సీ పాఠశాలకు చెందిన సారబాబు సాయినీరజ్ పాలిసెట్ ఫలితాల్లో 222వ ర్యాంకు సాధించగా.. ఎంబైపీసీ విభాగంలో 189 సాధించాడు. అదేవిధంగా దీపిక 60వ ర్యాంకు సాధించింది.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

భూదాన్‌పోచంపల్లి: ప్రాథమిక విద్య పూర్తయ్యే నాటికి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు గత నాలుగు రోజులుగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయు తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి శిక్షణ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్స న్లు నాగేందర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్, బాలబాబు, శ్రీధర్, రవి, నర్సయ్య, సునిత, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

శిక్షణతో మెరుగైన బోధన

ఆలేరు: ఆలేరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శనివారం ముగిసింది. ఎంఈఓ ఎర్ర లక్ష్మి .. మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఉపాధ్యాయుల బోధన పద్ధతులను మరింత మెరుగుపరుస్తాయన్నారు. ఈసందర్భంగా మంతపురి పాఠశాల ఉపాధ్యాయుడు కోట శ్రీనివాసరావు కులమత, ధనిక, బీద తేడాలు ఉండొద్దనే అంశంపై చేసిన ఏకపాత్రాభినయ ప్రదర్శన ఆకట్టుకుంది.

కంకణబద్ధులు కావాలి

రాజాపేట: అక్షర సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులంతా కంకణబద్ధులు కావాలని మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. శనివారం ఉపాధ్యాయ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులు బోధనోపకరణాలతో పలు ప్రదర్శనలు చేశారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ నమిల, భారత్ కుమార్, కరుణాకర్, భాస్కర్, మహేందర్, సరిత, నరేష్, రాజరాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య, వంశీధర్, స్వరూప, అమృత, సత్తిరెడ్డి, నర్సింహులు, ఉదయ్ కుమార్, ఉమా, కనకయ్య పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

భువనగిరిటౌన్ : మహిళపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. భువనగిరి పట్టణంలోని తాతానగర్‌కు చెందిన కంసాని మౌనిక తాను ఇంట్లో ఉన్న సమయంలో తన బావ కంసాని రమేష్ వచ్చి తనపై దాడి చేశాడని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు.

30న కలెక్టరేట్ ఎదుట ధర్నా

భువనగిరి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యుడు ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, ఉపాధి హామీ కూలీలు రాజయ్య, లత, శ్రీలత, సాలమ్మ, సరోజన, ఇందిర, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం: ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసాచారి కోరారు. శనివారం సంస్థాన్‌నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలోని సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు చెరుకుపల్లి నర్సింహ, ఉడుత గాలయ్య, కొమ్ము మల్లేష్, కేతమ్మ, కమలమ్మ, ఇందిరమ్మ ముత్తమ్మ, బీరయ్య, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భీమలింగం కాల్వ కల్వర్టు పనులు పూర్తిచేయాలి

వలిగొండ : వలిగొండ నుంచి సుంకిశాల–పులిగిల్ల రోడ్డులోని భీమలింగం కాల్వకు ఉన్న కల్వర్టు పనులను జూన్ మొదటి వారంలోగా పూర్తి చేసి రైతులకు ఖరీఫ్ సీజన్ పంటకు సాగునీరు అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు బంధారపు రాములు శనివారం ప్రభుత్వాన్ని కోరారు. జూన్ మొదటి వారంలోగా పూర్తిచేయకపోతే రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

రైతుల దరఖాస్తుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని లింగరాజుపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన దరఖాస్తులను ఐఅండ్‌పీఆర్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు రియాజ్, సతీష్‌రెడ్డి శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, డీటీ ఎండీ షఫీయోద్దీన్, ఆర్ఐలు మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ స్వప్న, సిబ్బంది రవి, సంజీవ, నవనీత, అనిత, సాయిలు, పరుశరాములు, వనం రమేష్, నరేష్, బాలనర్సయ్య, షోబోద్దీన్, మధుసూదన్ పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు

గుండాల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు శ్వేత, క్రాంతి, పంచాయతీ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, ప్రసన్న, రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నల్లమల్ల గిరిప్రసాద్‌కు నివాళి

ఆలేరు : ఆలేరులోని సీపీఐ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు నల్లమల్ల గిరిప్రసాద్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బొడ్డు ఆంజనేయులు, ఆలేటి పూలమ్మ, తుమ్మల నాగమణి, రమా, జహంగీర్, సుశీల, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని పదో వార్డుకు చెందిన చేరాల హిందుజ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముంబైలో ఉంటున్న దోర్నాల లావణ్య అందజేసిన రూ.5వేలను శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ అలీషరీఫ్, చేరాల చిన్న నర్సింహ, ఆటిపాముల మహేందర్, వలందాస్ అమరేందర్, వంగూరి క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్ దేవరాయ కుమార్, బాలనర్సింహ తదితరులున్నారు.

మోత్కూరు: మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన రాజిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అతడితోపాటు పదో తరగతి వరకు చదువుకున్న స్నేహితులు శనివారం రాజిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆర్థికసాయంగా రూ.37వేలను అందజేశారు. వారిలో ఖమ్మంపాటి సోమన్న, ఎర్రవెల్లి కృష్ణ, అంజి కుమార్, ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయుడు రవి ఉన్నారు.

ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

వలిగొండ : హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య కోరారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కళ్లెం లక్ష్మారెడ్డి, మాటవిని శ్రీనివాస్, వెంకటేశం గౌడ్, కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలి


మాట్లాడుతున్న గోదా శ్రీరాములు

సంస్థాన్ నారాయణపురం: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు నల్లమల గిరిప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, మంచాల జంగయ్య, దుబ్బాక సంజీవ, కొప్పు సుధాకర్, ముత్యాల అంజయ్య, మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ, శంకర్ తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో గంగా భవాని ఆలయ నిర్మాణానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.లక్ష విరాళం పంపించగా.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి శనివారం యాదవ సంఘం నాయకులు మురళీకృష్ణ, వల్లపు వెంకన్నకు అందజేశారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, ఇటికాల రవీందర్, యాదవ సంఘం నాయకులు వల్లపు భిక్షం, వల్లపు సత్తయ్య, ఎలుగు మత్స్యగిరి, వల్లపు యాదయ్య, వల్లపు అంతయ్య, వల్లపు సోమయ్య, ఎలుగు లింగస్వామి, కన్నెబోయిన సత్తయ్య, వినోద్, జినుకల శ్రీను, శ్రీశైలం తదితరులున్నారు.


విరాళం అందజేస్తున్న నాయకులు